

## రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్‌కు ఘనస్వాగతం



వినుకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ మంగళవారం రాత్రి వినుకొండ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా జిఎం ఇక్కడకు విచ్చేశారు. ఈసందర్భంగా జిఎం అరుణ్‌కుమార్ జైన్‌కు పుష్పగుచ్ఛంతో స్టేషన్ అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణలో జిఎం మామిడి మొక్కను నాటారు.అంతేకాకుండా ఓపెన్ జిమ్‌ను చిన్నారిచేత ప్రారంభింపజేశారు.. ఆయా కార్యక్రమాల్లో డివిజనల్ రైల్వేమేనేజర్, స్టేషన్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీవ్యాధిగ్రస్థులకు ఉచిత వాహన సదుపాయం

ఎ కొండూరు, నవంబరు 22, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ఎట్టకేలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని



పర్యటనతో మూత్రపిండాల డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వాహన సౌకర్యాన్ని అధికారులు ప్రవేశపెట్టారు. ఈ మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నుండి సోమవారం ఇద్దరు డయాలసిస్ పేషెంట్లను తిరువూరు డయాలసిస్ యూనిట్‌కి తీసుకొని వెళ్లి డయాలసిస్ చేయించి, తిరిగి ఎ కొండూరుకు తీసుకొనివచ్చారు. అలాగే ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఈ ఎంపిహెచ్‌సి డాక్టర్ దివిజ, సిబ్బంది సోమవారం మందులు పంపిణీ చేశారు. ఈ వాహనం ప్రతిరోజు అవసరమైన వారిని తిరువూరు, విజయవాడ, నూజివీడు ఆసుపత్రులకు తీసుకొనివెళ్లడానికి ఎంపిహెచ్‌సిలో అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని కిడ్నీ వ్యాధిగ్రస్తులు వినియోగించుకోవాలని డాక్టర్ దివిజ, మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ కోరారు.

## ప్రయాణీకుల ఆనంద వారోత్సవాలు ప్రారంభం



ఎ కొండూరు, నవంబరు 22, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఆర్టీసి డిపోలో కస్టమర్ హ్యాపినెస్ వీక్ ప్రయాణీకుల ఆనంద వారోత్సవాన్ని డిఎం ఎం.వేణు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నెల 21 నుండి 27వరకు ఈ వారోత్సవాన్ని జరుపుతామని డిఎం వేణు తెలిపారు. ఈ సందర్భంగా డిఎం వేణు మాట్లాడుతూ ఆర్టీసి బస్సులను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది డ్రైవర్, కండెక్టర్ ప్రయాణీకుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఈ సంస్థకు ప్రయాణీకులే దేవుళ్లని అన్నారు. ఈ నెల 23న బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రయాణీకులు వినియోగించుకొని సంస్త అబివృద్ధికి తోడ్పాటు అందించాలని డిఎం వేణు కోరారు. ఫిర్యాదు రహిత మెరుగైన సేవలు అందించి ప్రయాణీకుల మన్ననలు పొందుతామని సిబ్బందికి డిఎం వేణు సూచించారు.

## మాసశివరాత్రి సందర్భంగా కర్పూర జ్యోతి దర్శనం

వట్టిచెరుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీగంగా భ్రమరాంబికా సమేత బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా బ్రహ్మేశ్వరస్వామివారికి





విశేష పూజా కైంకర్యాలు,బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో విశేషాలంకరణలు జరిగాయని ఆలయ పూజారి కృష్ణ తెలిపారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని లక్ష వత్తుల పూజ నిర్వహించారు.రాత్రి 8.30గంటల ప్రాంతంలో ఆలయ ఈవో కృపాల్‌రెడ్డి,దేవాలయ అభివృద్ధి కమిటీ ముప్పా భాస్కరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 11కిలోల కర్పూరంతో జ్యోతిప్రజ్వలన చేశారు.భక్తులకు గ్రామసు_్తల సహాయ సహకారాలతో అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు తెలిపారు.

## బడేపీర్ తాజుద్దీన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీక



ఎ కొండూరు, నవంబరు 22, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో హాజరత్ సర్కార్ గౌసె ఆజం పీరానె పీర్ గ్యార్వీ షరీఫ్, ఔర్ హుజూర్ సర్కార్ హాజరత్ బాబా తాజుద్దీన్ ఔలియా వారి ఛబ్బీస్ వి షరీఫ్‌ను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమతాలకతీతంగా దర్బార్‌కు వచ్చిన నఖీబుల్ ఔలియా, నిరతాన్నదాత హాజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా వారి భక్తులకు లంగర్ షరీఫ్ గావించారు. ఈ కార్యక్రమంలో పీఠాదిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ పాల్గొని బాబా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తు శాస్త్రవేత్త ఎస్‌ఎం జాఫర్ షరీఫ్, బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. బడేపీర్ మహాత్ముల గ్యార్వీ, తాజుద్దీన్ బాబా వారి ఛబ్బీస్ వి షరీఫ్ దేవ సమైక్యతకు మత సామరస్యానికి సోదరభావానికి, ప్రేమతత్వానికి, లౌకిక వాదానికి ప్రతీక అని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ అన్నారు.

## ఏపిలో మొదటి లెట్స్‌స్కూప్ స్టోర్



విజయవాడ, నవంబరు 22, ప్రభాతవార్త: లెట్స్‌స్కూప్ ఐస్ క్రీమ్ కేఫ్ భారతదేశంలో తన 3వ స్టోర్, ఆంధ్రప్రదేశ్‌లో మొదటి స్టోర్‌ను గుంటూరు జిల్లా తెనాలి నారాకోడూరు రోడ్‌లో ముఖ్య అతిధులుగా హాజరైన ఎ.శివకుమార్, ఫ్రాంచైజీ యజమాని అనిల్ దేవరపల్లి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఎ.శివకుమార్ మాట్లాడుతూ తెనాలి నగరం రోజురోజుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ వ్యాపార నిమిత్తం రావడం అభినందనీయమని, పేరుగాంచిన లెట్స్‌స్కూప్ ఐస్ క్రీమ్ మొదటిగా తెనాలి నగరాన్ని ఎంచుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి లెట్స్‌స్కూప్ సంస్థజెండి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## యార్డుకు 34వేలకు పైగా మిర్చి బస్తాల రాక



గుంటూరు,నవంబర్ 22,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 34,069 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 32,722 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,655 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 27,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.15,000నుంచి 24,000 వరకు, 273 నంబర్ రకం రూ.22,100 నుంచి రూ.25,000 వరకు, 341 నంబర్ రకం రూ.13,000 నుంచి 27,200 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.15,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.6,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.



మంగళవారం రాత్రి గుంటూరు రైల్వేస్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను కలిసిన నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## కోవెలమూడి మట్టి తవ్వకాలపై అధికారుల సర్వే

వట్టిచెరుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త : ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండల పరిధి కోవెలమూడి గ్రామంలో గారకుంట చెరువు నుండి మట్టి తోలకాల్లో జరిగిన అక్రమాలపై అధికారులు సర్వే నిర్వహించారు.వివరాలు ఇలా ఉన్నాయి....గ్రామ అంతర్గత రోడ్లకు,జగనన్న కాలనీ అంతర్గత రోడ్లకు మట్టితోలకాలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సర్వేనెంర్ 101గారకుంట చెరువు నుంచి మట్టి తవ్వి,తరలించుటకు 2021ఫిబ్రవరి 4వ తేదిన పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తీర్మానం జరిగింది.రాష్ట్రవ్యాప్త పంచాయతీ ఎలక్షన్ల క్రమంలో 21వ తేదిన నూతన



పంచాయతీ కార్యవర్గం ఏర్పాడగా, సుమారు 4నెలల తర్వాత పంచాయతీ సభ్యుల ఆమోదం లేకుండా సర్పంచ్ భర్త ఆద్వర్యంలో పాత తీర్మానం అమలుచేశారు.నీటి చెరువులు 18అడుగుల కంటే లోతు ఉండకూడదన్నా వోల్టా చట్టం నిబంధన వదిలేసి అప్పటికే అధికలోతులో ఉన్న గారకుంట చెరువులో మట్టి తవ్వకాలు జరిపారు.ఈ చెరువు నుంచి 2021జూన్ 18వ తేది నుంచి జూలై 7వ తేది వరకు సర్వే నంబర్ 140-4 జగనన్న కాలనీలో అంతర్గత రోడ్లతో పాటు సుమారు 500ట్రక్కులకు పైగా మట్టిని అన్యాక్రాంతంగా గ్రామంలోని ప్రైవేట్ వ్యక్తులకు,ఇతర గ్రామాలకు చేరవేసి అమ్ముకున్నారని గ్రామస్తులు తెలిపారు.ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన సదాశివరావు లోకాయుక్త కోర్టులో సంబంధిత ఫోటోలు,వీడియోలతో ఫిర్యాదు చేయగా, మంగళవారం నిజానిజాల నిర్ధారణ కొరకు డిఎల్పిఓ లక్ష్మణరావు,ఈవోపిఆర్డి పూర్ణ శంకరరావు,పంచాయతీ సెక్రటరీ నాగ సురేష్ పోలీస్ సిబ్బంది సమక్షంలో కంప్లెయింట్‌దారుడి వద్ద,మట్టికొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యక్తుల స్థలాలు వద్దకు వెళ్ళి ఫోటోలు,వివరాలు సేకరించారు.డిఎల్‌పిఓ లక్ష్మణరావును వివరణ కోరగా పూర్తిగా సమాచారాలు సేకరిస్తున్నట్లు త్వరలో కోర్టుకు వివరాలు తెలియజేస్తామని తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం తీరు తనిఖీ



గుంటూరు విద్య, నవంబర్ 22, ప్రభాతవార్త : స్థానిక పట్టాభిపురంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కలెక్టరు శివనారయణ్ శర్మ,జిల్లా విద్యా శాఖాధికారి పి.శైలజతో కలసి మధ్యాహ్న భోజన పథకం తనిఖీచేశారు.ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ మధ్యాహ్న భోజనం పక్కాగా అమలు పర్చాలని పాఠశాల్లోని విద్యార్థులందరూ యూనిఫారం,బూటు్ల ధరించి పాఠశాలకు రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.నిర్ధారిత మెనూ ప్రకారం విద్యార్థులందరూ పాఠశాల్లోనే మధ్యాహ్న భోజనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులతోపాటు అధికారులందరూ మధ్యాహ్నం భోజనం చేశారు.కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖాధికారి కె.సుధాకర్‌రెడ్డి,గుంటూరు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గించొద్దు: ఎమ్మెల్యే ఆర్కే



తాడేపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త : కార్తీకమాసం ముగింపు సందర్భంగా కృష్ణానదిలో పుణ్యస్నానం ఆచరించడానికి వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యాన్ని గురికాకూడదని నగరపాలక సంస్థ అధికారులతో ఎమ్మెల్యే ఆర్కే పేర్కొన్నారు.మంగళవారం మధ్యాహ్నం సీతానగరం ప్రాంతంలో నగరపాలక సంస్థ అధికారులు,పోలీసు అధికారులతో కలసి భక్తులు పుణ్యస్నానం ఆచరించే ప్రాంతాన్ని ఎమెృల్యే ఆరే్క పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. .టెంపరరీ టాయిలెట్లు,దుస్తుల మార్పుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే వెంట నగరపాలక సంస్థ కమీషనర్ యు.శారదాదేవి,డిఈ కృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి,డేవిడ్‌రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు వర్థంతి



మంగళగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో మంగళవారం ఉదయం డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు 21వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీవైద్య ,ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు 21వ వర్థంతి కార్య క్రమం జరిగింది.తొలుత టిడిపి నాయకులు,కార్యకర్తలు,అఖిలపక్ష పార్టీల నాయకులు స్థానిక కొత్తబస్టాండ్ సెంటర్ వద్ద,డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరాదు చిత్రపటానికి గజమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన వర్థంతి సభకు మండల పార్టీ అధ్యక్షులు తోట పార్ధసారథి అధ్యక్షత వహించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ...సమాజంలో ఉన్న జబ్బులు నయం చేయాలంటే రాజకీయం కావాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి కోటేశ్వరరావు.నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న వ్యక్తి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు అని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో నారా లోకేష్‌ని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించడమే డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావుకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ వర్థంతి కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,సిపిఎం నాయకులు జొన్నాదుల వీరరాఘవులు,సిపిఐ నాయకులు కంచర్ల కాశియ్య,తాడికొండ మార్కెట్ యార్డు మాజ చైర్మన్ బెల్లంకొండ నరసింహారావు,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,షేక్ రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీలో పూర్వ విద్యార్థుల కార్యాలయం ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 22, ప్రభాతవార్త : పూర్వ విద్యార్థుల సంఘ కార్యాలయాన్ని మంగళవారం విసి ప్రొఫెసర్ పట్టటి రాజశేఖర్ ప్రారంభించారు.డాక్టర్ వైఎస్సార్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఈ కార్యాలయం ఏర్పాటు



చేశారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న విసి మాట్లాడుతూ ప్రపంచం నలుమూలల అన్ని ఖండాల్లోనూ ఖండాంతరాల్లోనూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు ఉన్నారని వారి సేవలను,సహాయ సహకారాలను తీసుకొని విశ్వవిద్యాలయం అభివృద్ధి మరింత ముందుకు వెళ్ళాలని సూచించారు.పూర్వ విద్యార్థుల నైపుణ్యాలను,శక్తి సామర్థ్యాలను తగురీతిలో విద్యార్థులకు అందజేయాలని కోరారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ పూర్వ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని,త్వరితగతిన పూర్వ విద్యార్థుల సమావేశాలను తరచూ నిర్వహించాలని కోరారు.విశ్వవిద్యాలయంలోని వివిధ ప్రాంగణ కళాశాలల ప్రాచార్యులు ప్రొఫెసర్ స్వరూపారాణి,ప్రొఫెసర్ గంగాధరరావు,ప్రొఫెసర్ సిద్దయ్యలు,ఐక్యు ఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ సరస్వతీరాజు అయ్యర్,సిడిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరాజు,సిడిసి డీన్ ప్రొఫెసర్ మధుబాబు,వివిధ విభాగాధిపతులు,కో-ఆర్డినేటర్లు,కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ నర్సారెడ్డి,అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రెడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.పూర్వవిద్యార్థుల అసోసియేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు పూర్వవిద్యార్థుల అసోసియేషన్ తరపున త్వరలోనే పలు కార్యక్రమాలు చేపట్టి అసోసియేషన్ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్‌విఆర్ జేసి కళాశాలల్లో మాస శివరాత్రి కార్తీక వేడుకలు



గుంటూరు విద్య, నవంబర్ 22, ప్రభాతవార్త : విద్యార్థులకు అధ్యాత్మిక అవగాహనతో భారతదేశ సంస్కృతి సాంప్రదాయక విలువలను పెంపొందించుకోవచ్చని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి మాస చివరిరోజు ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక చౌడవరం లోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లోని లేడీ అడ్వయిజరీ అండ్ ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాలల్లోని విద్యార్థినులు కుల మతాలకు అతీతంగా అందరూ తెలుగు ప్రజం సాంప్రదాయక పద్ధతిలో వస్త్రాలను ధరించి,వివిధ రకాల పూలతో ముగ్గులను,దేవుని ఆకృతులను,అలంకరించి కార్తీక దీప జ్యోతులను వెలిగించారు.ముగ్గుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు.కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.సుధావాణి పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డీన్స్ ఉన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

'e' Procurement Short Tender Notice No.Rc.E3.PD-III(Parks) - 121525/2022

Dt. 22-11-2022

Park Works: 1), 2) Development of River front, Greeenery algong Krishna River. 3) Open GYM equipment & 4) Arrengements of Lighting, (Total 4 Works Value of Rs.46.20 Lakhs)

Dowload of bid document starts from :23-11-2022 from 10.30 A.M.
Last date/ time for receipt of tenders :25-11-2022 up to 04:30 P.M.
Opening of Tenders :25-11-2022 At 04:30 P.M.

For details contact: Officer of the Executive Engineer Project Division-III, VMC Main office.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/ వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (**RBI** నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (**KYC**) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 09-12-2022, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా** పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారులు పేరు | ఎన్‌పిఏ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 09.12.2022, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: నందిగామ బ్రాంచ్, ఫోన్:08678 279957** | | | | | |
| 1 | 52950600009716 | దేవళ్ళ వెంకటేశ్వరరావు | 02-08-2022 | 15,471/-+వడ్డీ | 6.00 |
| **వేలం తేది & సమయం: 09.12.2022, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: జగ్గయ్యపేట బ్రాంచ్, జగ్గయ్యపేట ఫోన్:08654 226671** | | | | | |
| 1 | 45170600011099 | యామర్తి చంద్రయ్య | 16-09-2022 | 64,953.69 పై. +వడ్డీ | 32.3 |

తేది: 22-11-2022 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఎంఐజి పథకానికి స్థలాల పరిశీలిన

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ అవసరం. ప్రభుత్వాలు కూడా ఆయా వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇప్పటికే సుమారు 35లక్షల ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం మధ్య ఆదాయం కలిగిన వారికి ఇంటి నివేశన స్థలాలు ఇచ్చేందుకు స్థలాలను పరిశీలిస్తుంది. ప్రభుత్వం మధ్య ఆదాయం కలిగిన వారికి ఇంటి స్థలాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకొనేందుకు ఎంఐజి(మిడిల్ ఇన్‌కం గ్రూప్పు) పథకాన్ని తీసుకొచ్చింది. పొన్నూరు పట్టణంలో కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు స్థలాలను పరిశీలిస్తుంది. అయితే ఇక్కడి డిమాండ్‌ను బట్టి మాత్రమే ఈ పథకం ఇక్కడ అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందరికి ఇళ్ళ పథకం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన లేఅవుట్‌కు దగ్గర్లో ఎంఐజి గ్రూపులోని లబ్దిదారులకు స్థలాన్ని ఇచ్చేందుకు స్థలాలను పరిశీలిన చేస్తోంది. మంగళవారం జాయింట్ కలెక్టర్ రాజకుమారి అకస్మికంగా పట్టణానికి వచ్చి స్థలాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వస్తున్నారన్న సమాచారం స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తెలికపోవడం గమనార్హం. జాయింట్ కలెక్టర్ వచ్చారన్న విషయం తెలుసుకొని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ హుటాహుటిన వెళ్ళి జాయింట్ కలెక్టర్‌కు సంబంధిత స్థలాలను చూపించారు.


భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తదితరులు

# చదవడం-వ్రాయడం నేర్పాలి

## - మండల విద్యాశాఖాధికారి శోభాచంద్

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలని, ఈ విషయంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని ములుకుదురు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం ఏ మేరకు వచ్చో తెలుసుకొనేందుకు విద్యార్థులతో చదివించడం, ఉక్తలేఖనం చేయించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ అమలవుతుందా? మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలను రుచి, శుచిగా తయారు చేసి వడ్డిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శంకరమఠంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గత నెల రోజుల నుంచి వివిధ అభిషేకాలు, విశిష్టార్చనలు నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శివ పార్వతుల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ ప్రత్యేకాభిషేకాలలో పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్‌కెఎస్టీ సాయి, రామశాస్త్రి, డివిజి తిలక్, దేశిరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీల్లో రుణాలు పొందాలంటే గగనమే

## - వివిధ రకాల పత్రాలతో చక్కర్లు

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం....రైతులకు అవసరమైన వాటిని సమకూరుస్తాం....మాది రైతు ప్రభుత్వం...రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం....రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు బ్యాంకుల ద్వారా....సొసైటీల ద్వారా రుణాలు ఇప్పిస్తామని గొప్పలు చెప్పున్న ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆచరణలో చూపించడం లేదనే విమర్శలు రైతుల వద్ద నుంచి వినిపిస్తున్నాయి. రైతులు సొసైటీల్లో రుణాలు పొందాలంటే వివిధ రకాల పత్రాలు అవసరం. అన్నీ పత్రాలు తీసుకొచ్చినా కొంతమంది సొసైటీ అధికారులు ఏదో ఒక కొర్రి వేస్తూ రైతులను సొసైటీల చుట్టూ తిప్పించుకొంటూ ఇబ్బందులు పాల్జేస్తున్నారనే విమర్శలు రైతుల వద్ద నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సర్టిఫికెట్లను ఆన్‌లైన్ చేసి మీసేవ, సచివాలయాల నుంచి తీసుకోవాలని చెప్తున్నారు. మ్యాన్యువల్‌గా ఏ పత్రం ఇవ్వడానికి వీలు లేదని ప్రభుత్వాలు చెప్తున్నాయి. రైతులకు అవసరమైన అండంగల్, 1బి తదితర పత్రాలన్నీ కూడా మీసే, సచివాలయా ద్వారానే తీసుకోవాల్సి ఉంది. అయితే సొసైటీ అధికారులు మాత్రం రుణాల కోసం వచ్చే రైతులను మ్యాన్యువల్‌గా విఆర్వో చేతి వ్రాతతో కూడిన 1బి, అడంగల్ కావాలని వంకపెట్టి కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారు. మ్యాన్యువల్‌గా సర్టిఫికెట్ కావాలని తహశీల్దార్ కార్యాలయానికి వస్తే ప్రభుత్వం ఎప్పుడో మ్యాన్యువల్ పద్ధతికి స్వస్తి పలికిందని ఆ విధంగా ఇవ్వడం కుదరదని చెప్తున్నారు. దీంతో రైతులు తహశీల్దార్, సొసైటీల చుట్టూ కాళ్ళరిగేలా తిరగాల్సి వస్తుందని, ఇంత తిరిగినా చివరికి రుణం వస్తుందో రాదో.వస్తే ఎంత వస్తుందో అనే అనుమానంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సొసైటీ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసే విధంగా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# వైభవంగా లక్ష దీపార్చన

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలో వేంచేసియున్న గ్రామ దేవత బూరుగులమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం బూరుగులమ్మ అమ్మవారి దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహిళలు ఆలయంలో లక్ష దీపార్చన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ గురుకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# సచివాలయ సిబ్బంది నిబంధనల మేరకు పనిచేయాలి

## -ప్రత్యేకాధికారి బాలమ్మ

**రేపల్లె, నవంబర్ 22,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సచివాలయ సిబ్బంది అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారి బాలమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో బాలమ్మ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలకు చేరువవ్వేలా సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రికార్డులను సక్రమంగా రాయాలని తెలియజేశారు. సచివాలయానికి వచ్చే సిబ్బందికి మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి వారు వచ్చిన పనిని పూర్తి చేసి పంపాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# 27న ధార్మిక మండలి సమావేశం

**రేపల్లె, నవంబర్ 22,ప్రభాతవార్త:** ముస్లీం ధార్మిక మండలి సమావేశం ఈ నెల 27వ తేదీన జయంతి రహదారిలో ఉన్న అబూబకర్ మసీదులో నిర్వహిస్తున్నట్లు నూర్‌బాషా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఫరీద్ తెలిపారు. మంగళవారం స్థానిక మర్కస్ మసీదు వద్ద ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతం వారైనా, ఏ వంశం వారైనా ఏ భాష వారైనా సృష్టికర్త అల్లాహ్‌మ్ అని ఉద్యమ ప్రవక్త మహ్మద్ అని విశ్వసించిన వారందరూ ఈ నెల 27వ తేదీన జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమానికి నూర్‌బాషా జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# ఎస్సీ,ఎస్టీ కేసులలో విచారణ వేగవంతం చేయాలి

## -బాధితులకు అందాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందించాలి

**బాపట్ల,నవంబర్21,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ కేసలలో విచారణ వేగవంతం చేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీ కేసల పై అధికారులతో సమీక్షా సమావేశాని ్న నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కేసులలోని బాధితులకు అందాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్ ప్రకారం నమోదయిన కేసుల వివరాలు,వాటి పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్‌ను స్వయంగా పరిశీలించి కేసులలో దర్యాప్తు,నిందితుల అరెస్టు,చార్జీషీటు,దాఖలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు అందించారు.ఎసీ ్స,ఎస్టీ అట్రాసిటి పిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరకుని విచారణ చేపట్టాలన్నారు. కేసుల విచారణ సమయంలో బాదితులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. అంతే కాకుండా పారదర్శకంగా ,నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజా ్ఞనం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిర్ధేశిత కాల వ్యవదిలో కోర్టులో చార్జీషీటు దాఖలు చేసి సమర్థవంతవంతమైన ట్రియిల్ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ కేసుల నమోదు దర్యాప్తులో అలసత్వం వహించరాదని,అలసత్వం వహించిన పోలీసు అదికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్‌పి పి.రమణ,డిసిఆర్‌బిడిఎస్‌పి జి.లక్ష్మయ్య,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ ఎన్ కిషోర్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ,ఎస్టీ కేసలు పై సమీక్షా సమావేశంలో మట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# అపదలో ఉన్న ప్రజా ప్రాణాలను రక్షించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు

## -యువతులను కాపాడిన పోలీసులను అభినందించిన ఎస్పీ

**బాపట్ల,నవంబర్22,ప్రభాతవార్త:** అపదలో ఉన్న ప్రజా ప్రాణాలను రక్షించడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.కార్తీక మాసం సందర్భంగా వేటపాలెం మండలం రామాపుర,సీట్రీజ్ పాయింట్ సముద్రపునీటి ఉదృతికి గల్లంతవుతుండా ఇద్దరు యువతుల ప్రాణాలు కాపాడిని పోలీసులను అయన స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అబినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కార్తీక మాసం చివరి అధివారం సందర్భంగా సముద్రతీరంలో సముద్రస్నానాలు అచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు, పర్యాటకులు రావడం జరిగిందన్నారు. ఈ మేరకు మెరైన్ పోలీసులు జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలైన చిన్నగంజాం,రామాపురం, వాడ రేవు,సూర్యలంక, నిజాంపట్నం వంటి ప్రదేశాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులతో బందోబస్తు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ క్రమంలో వేటపాలెం మండలం రామాపురం,సీట్రీజ్ పాయింట్ వద్ద సుమారు 50 మంది సముద్రస్నానాలు అచరిస్తుండగా కొల్లిపర అనీల్ ఇద్దరు కుమార్తెలు కొల్లిపర భువన,కొల్లిపర రిషితలు సముద్రపునీటి ఉదృతికి తీరంలో గల్లంతవుతుండగా అ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న మెరైన్ కానిస్టేబుల్స్ పవన్,వెంకటేశ్వర్లు వెంటనేస్పందించి ఇరువురి యువతులను రక్షించారన్నారు. అయితే అప్పటికే యువతులు సముద్రపునీరు తాగి అపస్మారక స్థితికి వెల్లడంతో ప్రధమ చికిత్స నిర్వహించి వారిని మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి ఇద్దరు యువతుల ప్రాణాలు కాపాడిన పవన్,వెంకటేశ్వర్లును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి.,ప్రసంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మెరైన ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# నేడు అయ్యప్ప దేవాలయంలో లక్ష దిపోత్సవం

**కర్లపాలెం,నవంబర్22,ప్రభాతవార్త:** కర్లపాలెం అయ్యప్పదేవాలయంలో ఈ నెల 23వ తేది సాయింత్రం 7 గంటలకు అయ్యప్ప దిపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలియజేసారు.ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ దేవాలయంలో గత 17 సంవత్సరాలుగా అయ్యప్పలు ,భావాణీలు,శివ స్వాములకు 41 రోజుల పాటు అందించే చద్ది కార్యక్రమం రెండవ రోజుకు చేరుకుం దన్నారు.దిపోత్సవ కార్యక్రమానికి భక్తులు,దీక్షాపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సభ్యులు కోరారు.



# ఎఐటియూసి మహాసభను జయప్రదం చేయాలి

**కర్లపాలెం,నవంబర్21,ప్రభాతవార్త:** ఈ నెల 26,27,28 తేదిలల్లో రాజమండ్రిలో జరుగనున్న ఎఐటియూసి మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు జెల్ది శ్రీధర్ తెలిపారు.స్థానిక ఎఐటియూసి కార్యాలయంలో మంగళవారం ఎఐటియూసి మహాసభ బ్రోచర్‌లనుఅవిష్కరించారు. ఈ సందర్భంగా జెల్ది శ్రీధర్ మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఎఐటియూసి) అనుబంద 7వ జాతీయ మహాసభ రాజమండ్రిలో జరుగుతుందన్నారు.ఈ మహాసభను కార్మిక సోధరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ కరిముల్లా,సన్నముడి శ్రీనివాసరావు,నాగభూషంచారి,డి.శ్రీనివాసరావు,పిట్టు కాసులు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

## - భవన నిర్మాణ కార్మిక సంఘంరాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చి వాగ్దానాన్ని అమలు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయం వద్ద జరిగిన కార్మికుల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు నుండి కార్మికుల సొమ్మును రూ12వందల కోట్లను పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ తరలించి వేరే కార్యక్రమాలకు వాడుకొన్నారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం ధారుణమన్నారు. కార్మికులకు సంబంధించి 32వేల క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ నెల 26,27,28తేదీలలో రాజమండ్రిలో జరిగే మహా సభలకు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామన్నారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. సమావేశంలో సుధీర్, అచ్చియ్య, పెద్దిరాజు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రబీ సీజన్‌కు విత్తనాలు సిద్ధం చేస్తాం

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** రానున్న రబీ సీజన్‌కు రైతులకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచు తామని వ్యవసాయ సహాయ సంచాలకురాలు సిహెచ్ తిరుమలాదేవి చెప్పారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో వరి, జొన్న, మొక్కజొన్న అపరాలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుమలాదేవి మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించుకోవాలని, దళారులను ఆశ్రయించవద్దన్నారు. రబీ సీజన్‌కు సంబంధించి విత్తనాలు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి ఖరీదుపై అందుబాటులో ఉంచుతామన్నారు. మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, అపరాలలో విత్తన మోతాదు, రకాల ఎంపిక, ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. గ్రామంలో ఖరీఫ్-2022లో పంట నమోదు చేసుకొన్న రైతులకు నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విఎఎ షేక్ షరీఫా, రైతులు పాల్గొన్నారు.



# మృతుడు సుబ్బారావుకు ఘన నివాళి

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుక్రు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నాగిశెట్టి సుబ్బారావు మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హుటాహుటిన కసుర్రు గ్రామానికి వెళ్ళి సుబ్బారావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బారావు టిడిపి అభివృద్ధికి కట్టుబడి పనిచేసేవారన్నారు. సుబ్బారావు మృతి పార్టీకి తీరని లోటని చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బొప్పన సుబ్బారావు తదితరులున్నారు.



# ములాయం సింగ్ ఆశయ సాధనకు నేటి యువత పునరంకితమవ్వాలి

## -ములాయం సింగ్‌కు ఘన నివాళి

**బాపట్ల,నవంబర్22,ప్రభాతవార్త:**
యూపి మాజి ముఖ్యమంత్రి ములాయం సింగ్ ఏ ఆశయాలతో పోరాడాడో ఆ అశయ సాధనకు నేటి యువత పునరంకితమవ్వాలని బీసి జాయింట్ యాక్షన్ కమిటి అద్యక్షులు గొర్ల శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక మేధా కళాశాల ప్రాంగణంలోని బీసి జాయింట్ యాక్షన్ కమిటి కార్యాలయం వద్ద మంగళవారం ములాయం సింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజి కేంద్ర రక్షణశాఖ మంత్రి,సమాజవాది పార్టీ వ్యవస్థాపకులు,అధినేత ప్రధానమంత్రి స్థాయి నాయకులు ములాయం సింగ్ యాదవ్ అని అన్నారు. బీసిలకు రాజ్యాధికార దిశగా ప్రయత్నం చేయాలని చెప్పిన గొప్ప నాయకుడన్నారు. పెదకుటుంబం నుంచి మారుమూల గ్రామం నుంచి వచ్చిన ములాయంసింగ్‌యాదవ్ చరిత్రను అదర్శంగా తీసుకుని నిరంతరం శ్రమ కటోర దీక్షతో ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చునన్నారు. బీసి ఎస్సీ,ఎస్టీ మైనార్టీలనుకలిపి బహుజనులు ఐక్యత ద్వారా అధికారం సాధించటం చాలా తేలిక అని ఉత్తరప్రదేశ్‌లో రుజువు చేసి కేంద్రంలో అధికారంసాదించాలన్న ఇదే ప్రయోగం అవసరమని బహుజనులకు తెలియజేసిన మహానేత ములాయంసింగ్ యాదవ్ అనిఆయన కోనియాడారు.అనంతరం ములాయంసింగ్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్యయాదవ్,ఆవులు వెంకటేశ్వర్లు,వడ్లమూడి భాస్కరరావు,గొర్ల ఏడుకొండలు,వైవి నరసింహారావు,లంబు సాంబయ్య,వైఈపిఎ ట్రెజరర్‌పమిడి వెంకటశ్రీనివాసరావు,బీసి నాయకులు గండికోటవెంకటరావు,దర్శి బాస్కరరావు,వై సోహిత్ యాదవ్ గోగులపాటి సాంబశివరావు,రవికుమార్,దూళిపూడి బసవయ్య,తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ కలాం సేవా పురస్కారం అందజేత

**గుంటూరు కల్చరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :**
డాక్టర్ హనుమంతరావు చారిటబుల్ ట్రస్టు సుగుణ సైన్స్ అకాడమీ సిపిఎం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని శ్రీ మాజేటి గురవయ్య విద్యాసంస్థల ఆవర ణలో డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం సేవా పురస్కారం అవార్డు అందుకో వడం పూర్వ జన్మ సుకృతమని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు వైద్యులు,బంధువులు,స్నేహితులు డాక్టర్ పవన్‌కుమార్‌ను అభినందనలతో ముంచెత్తారు.




# వైద్యశాలలో చికిత్స పొందుతున్న మహిళకు ఆర్ధిక సహాయం

బాపట్లరూరల్,,నవంబర్22,ప్రభాతవార్త:
పేద వారిని అదుకోవడంలో ఫ్రెండ్స్‌యూత్ అర్గనైజేషన్ ముందుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డిగోపి అన్నారు.ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పోదుతున్న సీనియర్ జర్నలిస్టు అల్లాభక్షి బార్యకు మెరుగైన వైద్య సేవలనిమిత్తం ఫ్రెండ్స్ అదర్శ యూత్ అర్గనైజేషన్ అధ్వర్యంలో రూ.5వేల ఆర్ధిక సహాయాన్ని మంగళవారం అందజేసారు.ఈ సందర్భంగా అద్యక్షులు గోపి మాట్లాడుతూ స్నేహితుల సహాయ సహాకారాలతో అనేక ఇబ్బ ందులతో సమస్యలతో ఉన్న పేదలకు గత కొన్ని నెలలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.వారికి తమవంతు ఆర్ధిక భరోసా కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.ఆర్ధిక ఇబ్బ ందులతో ఉంటూ అనేక సమస్యలు ఎదుర్కోంటున్నపేదలకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌర వ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు మహబూల్ సుభాని,కార్యదర్శి బత్తుల సురేష్,ట్రెజరర్ జోగి సువర్ణరాజు,జంగం దాసు, యాసం రాజా,రమేష్, బక్కా దీపక్,గోపి,అలపాడు మణికంఠ, కత్తి రాజు,పాల్గొన్నారు.



# పేదలకు అండగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తునా ్నయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మంగళవారం 38వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి వార్డులోని మహిళలు, యువకులు, వార్డు నాయకులు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల బుక్‌లెట్ ను వార్డులో ప్రజలకు అందించారు. మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధి వివరాలను ఆమె వార్డు ప్రజలకు వివరించారు. ప్రజలకు వృద్దాప్యపు పెన్షను, విద్యాదీవెన, ఆసరా, వసతిదీవెన వంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు అందరూ అండగా నిలబడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వైసిపి కౌన్సిలర్లు, విడదల కమలేంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్దుడికి బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కోటి దీపోత్సవం

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:** ఆరా ఫౌండేషన్, హెచ్‌యంటివి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌వియస్‌సివియస్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్తీక కోటి దీపోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండునూరేళ్లు కలకాలం జీవించేలా దీవించాలని ప్రత్తిపాటి స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రత్తిపాటితో పాటు పార్టీనాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కనపర్రు జెండా పండుగలో పాల్గొన్న 'ప్రత్తిపాటి'

**నాదెండ్ల, నవంబర్22, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో ముస్లిం సోదరులు అతి పవిత్రంగా చేసుకునే గార్మీ (జెండా) పండుగ సందర్భంగా అక్కడ జరిగినకార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రతి ్తపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ అల్లా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కోటి దీపోత్సవంలో 'జనసేన' నేత బాలాజీ పూజలు

**చిలకలూరిపేటటౌన్, నవంబర్22, ప్రభాతవార్త:** ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌వియస్ హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగిన కోటి దీపోత్సవం కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకుడు పెంటేల బాలాజి, ఆయన సతీమణి జ్యోత్స్నలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఇంత మంచికార్యక్రమాన్ని పట్టణంలో ఏర్పాటు చేసిన ఆరా ఫౌండేషన్ అధినేత ఆరా మస్తాన్‌ను, హెచ్‌యంటివి వారిని బాలాజి అభినందించారు. ఆదేవిధంగా కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్తీ ్తక వన భోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ5వేల వంతున రూ20వేలు స్కాలర్‌షిప్ లను బాలాజి అందచేశారు.



# ఆసిస్ట్ ఆధ్వర్యంలో 200మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:**

ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని అసిస్ట్ కార్యాలయంనందు



ఆర్ఆర్‌డియఫ్ నెదర్లాండ్స్, రోటరి సహకారంతో పట్టణంలోని ఆర్‌వియస్‌సివియస్ హైస్కూల్, యస్‌పిఆర్‌కెటియం పాఠశాలలో చదువుతున్న 200మంది విద్యార్థినిలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు పాఠశాలకు వెళ్లటానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో అసిస్ట్, రోటరి, ఆర్ఆర్‌డియఫ్ నెదర్లాండ్స్ వారు సైకిళ్లు ఉచితంగా అందివ్వడంపట్ల కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో నెదర్లాండ్స్ ప్రతినిధులు మిష్టర్ కోయిన్, ఈల్‌కోలి, డియోడరిక్, రోటరి తరుపున మాజీ గవర్నర్ వడ్లమాని రవి, అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసిస్ట్ ఆపరేషనల్ డైరక్టర్ కెయస్ మూర్తి, అసిస్ట్ బృందం, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో సిసి రోడ్డు పనుల పరిశీలన

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:**

పట్టణంలోని 13వ వార్డు పరిధిలో పలు సిసిరోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వార్డు కౌన్సిలర్ మీరాబి కృతజ్ఞతలు తెలిపారు. కాగా మంగళవారం ఆ పనులను వార్డు కౌన్సిలర్ మీరాబి పరిశీలించారు.

# వెంకన్న ఆలయంలో సచ్చిదానంద సరస్వతి అనుగ్రహ భాషణం

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళా ్యణ మండపంనందు వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం బెంగుళూరు వాసవీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి విచ్చేసి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. అనంతరంవాసవీ కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం వారిచే నిర్వహించబడుతున్న గోశాలను సందర్శించారు.

అక్కడ ఉన్న కృష్ణాలయం నందు స్వామివారిని, అమ్మవారికి స్వయంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పొట్టి శ్రీరాములు, ధర్మసంఘం అధ్యక్షుడు పసుమర్తి సూర్యప్రకాశరావు, కెవియస్ కృష్ణుడు, మాజేటి నరేంద్ర, దిలీప్, కొలిశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి మస్తాన్‌రావు, కోట ప్రతాప్, చిలకల రామలింగేశ్వరావు, చేబ్రోలు నారాయణ, తవ్వా నాగమల్లేశ్వరరావు, ఆలపాట కాలేష, ఆరా మస్తాన్, యువజన సంఘం సభ్యులు సుబ్బారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# బిసిలకు రాష్ట్రంలో పెద్దపీఠ

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :**

బిసిలకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేస్తున్నారని, రాజకీయ, వాణిజ్య, ఇతర అన్ని రంగాలలో వారికి తగిన ప్రాధాన్యతను కల్పిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి దేవాలయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పది మంది బిసిలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా కార్పోరేషన్ పదవుల్లోనూ, సర్పంచ్ పదవుల్లోనూ అవకాశం కల్పించారని తెలియజేశారు. ఇంత పెద్ద స్థాయిలో మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి నాయీ బ్రాహ్మణులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ – శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి తన్నీరు శ్రీనివాసరావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

# రూ.కోటి 20 లక్షలతో బసికాపురంలో సంక్షేమ పథకాలు

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :**

రూ.కోటి 20 లక్షలతో సంక్షేమ పథకాలను మండలంలోని బసికాపురం గ్రామంలో లబ్దిదారులకు అందజేయడం జరిగిందని, ఆ గ్రామంలో 260 మందికి ఇళ్ళ పట్టాలను అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ బసికాపురం గ్రామం వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉందన్నారు. గ్రామస్తులందరూ ఒకే మాటపై ఉంటారని తెలిపారు. ఆ గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలో సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 40 సంవత్సరాల అనుభవం ఉందంటూ చెప్పుకునే చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో హుందాగా నడుచుకోవాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు అటువంటి వాటిని మర్చిపోవడం శోచనీయమన్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీని తిరిగి ప్రజలు గెలిపించుకుంటారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

# టిడిపి కుటుంబాలకు డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**రొంపిచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్యతో కలిసి పరామర్శించారు. మంగళవారం మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో టిడిపి నాయకులు నడిపినేని పున్నయ్య, రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామంలో కె.వెంకట్రావు, పట్టణంలోని 3వ వార్డులో అచ్చి సాయి కుటుంబసభ్యులను వారు పరామర్శించారు. మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్యతో పాటు పొనుగోటి రామారావు, ప్రసాద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూప్‌లో అవకతవకలపై ప్రాజెక్టు డైరక్టర్ పిర్యాదు

**దాచేపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలోని స్రవంతి మహిళా గ్రూప్‌లో లావాదేవీలు అవకతవకలు జరిగాయని నర్సరవుపేటలోని ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో స్పందన కార్యాక్రమంలో వ్రాతపూర్వకంగా సోమవారం పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్రవంతి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ గ్రూపు సభ్యులమైన మా నలుగురికి తెలియకుండా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయని స్థానిక ఎపియం కు తెలియజేయగా మీ దిక్కున్నచోట చెప్పుకోమని దురుసుగా చెప్పడంతో చేసేదేమి లేక పల్నాడు జిల్లా డిఆర్డిఏ పిడి కార్యాలయంలో తమ గోడును వెల్లబుచ్చుకొన్నామన్నారు. గ్రూపు లోను మా నలుగురుకి తెలియకుండా పొదుపు ఖాతాలోని డబ్బులను డ్రా చేయడం జరిగిందని వాపోయారు. తేదీలను పొందుపరచి అధికారుల వద్ద ఆమోదం పొందని తీర్మానాలను బ్యాంకు అధికారుల వద్దకు తీసుకెళ్ళి గ్రూపు లోను తీసుకోవడం జరిగిందని ఇదేంటని అడిగితే గ్రూపు నుంచి మిమ్ములను తొలగించినామని అధికారులు, అధికారులతో కుమ్మక్కైన గ్రూపుకు చెందిన మరో మహిళ దురుసుగా సమాధానం చెప్పడంతో జిల్లా కార్యాలయం మెట్లు ఎక్కాల్సి పరిస్థితి వచ్చిందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్రవంతి మహిళా గ్రూపును పరిశీలించి మాకు తగిన న్యాయం చేయాలని అవకతవకలకు పాల్పడ్డ గ్రూపు సభ్యులపై, సహాకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



నర్సరావుపేటలో ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేస్తున్న గామాలపాడు మహిళలు

# 'ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి'

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరి ష్కరించాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో మంగళవారం జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం డిఏ బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్ లోన్, పియఫ్ లోను, రిటైర్‌మెంట్, సరెండర్‌లీవు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వినకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, షేక్‌జమీర్‌భాష, అంకమ్మరావు, ఎడుకొండలు, వెంకటస్వామి రామాంజనేయులు, జయప్రకాష్, శ్రీనివాసరావు విజయబాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి తరుపున ఫీజు చెల్లించిన సిపిఐ నేతలు

**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:**

పట్ట ణంలోని చైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బొంతా సాగర్‌కు పాఠశాల ఫీజు చెల్లించటానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సిపిఐ నాయకులు ఆ విద్యార్ది పాఠశాలకు చెల్లించవలసిన రూ10వేలను మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్‌కు చెల్లించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగబైరు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, తాళ్లూరి బాబూరావు, నాయుడు శివకుమార్, బొంతా భగత్‌సింగ్, విద్యార్ది తం డ్రి బొంతాయేసోబులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం

**వినుకొండ, నవంబర్22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని బోడిశంభునివారిపాలెం గ్రామానికి చెందిన కీ॥శే. యలవర్తి వీరాంజనేయులు జయంతి సందర్భంగా స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. 5వేలు విలువ కలిగిన కా ్యరియర్ను వృద్ధుల సౌకర్యార్థం ఆశ్రమానికి అందజేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు గుమ్మడి ఈ సందర్భంగా వారికి కృతజ్ఞుతలు చెప్పారు. కార్యక్రమంలో యలవర్తి గోవిందరాజులు, అంజమ్మ, మాదాల హనుమంతరావు, చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక దీపారాధనలు

**వినుకొండ, నవంబర్22, ప్రభాతవార్త:** స్థానిక బోసుబొమ్మ సెంటర్ నందు గల సద్గురు షిరిడి సాయిబాబా మందిరం ఆవరణలో కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా భక్తులుచే 6వేల ప్రమిదలతో 30 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు శివలింగంను రూపొందించి 6 కోట్ల ఒత్తులతో అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.



# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ, నవంబర్22, ప్రభాతవార్త:** వినుకొండ కొండమెట్ల వద్ద అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి కార్యనిర్వాహక బాబా సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట వైకాపా పరిశీలకులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. స్వామివారి ప్రతే ్యక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం మక్కెన ప్రారంభించారు. పేదలకు నిత్యాన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ అశోక్‌బాబు, రూరల్ సీఐ ఎస్. రమేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు, నరసింహం, వెంకటేశ్వర్లు, రాము, మహిళా భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.



# వినుకొండ మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గం నియామకం

**వినుకొండ, నవంబర్22, ప్రభాతవార్త:** వినుకొండ వ్యవసాయ మార్కెట ్‌యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని నూతనంగా మార్కెట్‌యార్డుకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన వైకాపా సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి), కొమ్మిరిశెట్టి రామరావులు అన్నారు. 20 మంది సభ్యులతో కూడిన నూతన పాలకవర్గం నియామకంకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయని వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి గోవింద్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ మేరకు బత్తుల వెంకటేశ్వర్లు, కొమ్మిరిశెట్టి రామారావులు మాట్లాడుతూ తమ నియామానికి కృషి చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకు, నాయకులకు కృతజ్ఞుతలు తెలిపారు. రైతులకు ఉపయోగపడే మరిన్ని నాణ్యమైన సేవలను అందుబాటులోకి తీసుకొని వచ్చి రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కొమ్మిరిశెట్టి రామారావుకు గతంలో కూడా యార్డుకు వైస్ ఛైర్మన్‌గా పని చేసిన అనుభవం ఉంది.



బత్తుల వెంకటేశ్వర్లు , కొమ్మిరిశెట్టి రామారావు

# బీసీల అభివృద్ధికి కృష్ణయ్య కృషి

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ అభివృద్ధికి బీసీ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య విశేష కృషి చేస్తున్నారని బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బాలవీరాస్వామి, ఉపాధ్యక్షుడు బోలెబోయిన రామచంద్రరావు అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన సంఘ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలందరి స్థితిగతులు, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి 40 యేళ్ల నుంచి కృష్ణయ్య పనిచేస్తున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలను చైతన్య పరుస్తున్నారన్నారు. బీసీలు అన్ని రంగాల్లో రాణించేందుకు శ్రమిస్తున్నారన్నారు. ఈ స ందర్భంగా బీసీ సంఘ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా జూకూరి మహేష్, దుర్గి మండల అధ్యక్షునిగా తొగట గోపి ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గుండాల సైదులు యాదవ్, కారంపూడి పట్టణ అధ్యక్షుడు అలుగునూరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జింకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందరాచారి, కాశీపతి, జ్యోతి, డేరంగుల వెంకయ్య, యశ్వంత్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్ విస్తృత తనిఖీలు

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలో మంగళవారం ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ఎత్తిపోతల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందుతున్న మెనూను, భోజనాన్ని పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేసి విద్యార్థిలనుకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే మండలంలోని తాళ్లపల్లిలో పర్యటించి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దుర్గా భవాని, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య, సర్పంచ్ వెంకట్రామయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు సుందరరామిరెడ్డి విగ్రహావిష్కరణ

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పార్కు సెంటర్లో ఈనెల 23వ తేదీన స్వర్గీయ పిన్నెల్లి సుందరరామిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు లేళ్ల అప్పిరెడ్డి, నంబూరి శంకరరావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు.

# సర్వాంగ సుందరంగా కోటబురుజు

**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** మలిదేవరాజు మాచర్ల రాజ్యాన్ని పరిపాలిస్తున్న రోజుల్లో బ్రహ్మనాయుడు మంత్రిగా పనిచేశారు. బ్రహ్మనాయుడు ఆనాడు కారంపూడిలో కోట బురుజును నిర్మించారు. శిథిలావస్థకు చేరడంతో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తన సొంత ఖర్చులతో కోట బురుజుకు మరమ్మతులు చేపట్టి రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పల్నాడు చరిత్రను చిహ్నాలు కాపాడుకోవాల్సిన అవసరం పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందన్నారు. చిహ్నాలు బావితరాలకు గుర్తుండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

